పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

ఖమ్మం ఆర్డీవో గణేశ్

మాట్లాడుతున్న ఆర్డీవో గణేశ్

ముదిగొండ, మార్చి 21: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికారులు పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని సహాయ రిటర్నింగ్ అధికారి, ఖమ్మం ఆర్డీవో గణేష్ ఆదేశించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం సెక్టోరల్, పోలీస్ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనుమతిలి లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించకుండా చూడాలని సూచించారు. సోషల్ మీడియాలో పోస్టుల పైనా నిఘా ఉండాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ రామారావు, ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, ఎస్సై నరేష్, ఎంపీవో సూర్యనారాయణ పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం మండలంలో..

తిరుమలాయపాలెం, మార్చి 21: మండలంలోని కొక్కెరేణి, ఎర్రగడ్డ, తిమ్మక్కపేట, తాళ్లచెరువు, వెదుళ్లచెరువు, కేశ్వాపురం, తిమ్మక్కపేటలో గురువారం తహసీల్దార్ రామకృష్ణ విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

ఎర్రుపాలెం మండలంలో..

ఎర్రుపాలెం, మార్చి 21: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని మీనవోలు, కండ్రిక, బంజర, జమలాపురం, వెంకటాపురంలో గురువారం అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్ విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. తహసీల్దార్ ఎం.ఉషాశారద, ఎంపీడీవో బి.సురేందర్‌నాయక్, ఎంపీవో జి.శ్రీలక్ష్మి, ఏపీవో నాగరాజు, బీఎల్వోలు ఉన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్ల జాబితా సిద్ధం ..

కల్లూరు, జనవరి 21: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని ఓటర్ల జాబితా సిద్ధంగా ఉంచామని ఆర్డీవో శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ తల్లాడ మండలంలో 45,706, కల్లూరులో 53,620, పెనుబల్లిలో 43,133, సత్తుపల్లిలో 63,823, వేంసూరులో 36,514 ఓటర్లు ఉన్నారని, వీరిలో 1,24,744 మంది మహిళలు, 1,18,010 పురుషులు, 12 మంది థర్డ్ జెండర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటుహక్కును నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. నియోజకవర్గంలో మొత్తం 2,42,796 మంది ఓటర్లు ఉన్నారని, ఓటర్ల జాబితాను ఆయా మండలాల తహసీల్దార్లకు పంపామన్నారు.

ఎర్రుపాలెం : పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

ఎంపీ నామా చొరవతో.. క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం

ఖమ్మం, మార్చి 21: ఎంపీ నామా నాగేశ్వరరావు చొరవతో క్యాన్సర్ బాధితుడికి ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి రూ.3లక్షల సాయం మంజూరైంది. ఈ మేరకు పీఎంవో నుంచి ఎంపీ నామాకు లేఖ అందింది. వైరా మండలం సోమవారం సుందరయ్య నగర్‌కు చెందిన కట్ల శ్రీకాంత్ కుమారుడు ధృవాంశ్‌కు క్యాన్సర్ సోకింది. సికింద్రాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో కుటుంబీకులు చేర్పించారు. మెరుగైన చికిత్సకు పెద్ద మొత్తంలో ఖర్చవుతుందని వైద్యులు చెప్పారు. అంత ఆర్థిక శక్తి లేని శ్రీకాంత్.. సాయం చేయాలంటూ ఎంపీ నామా నాగేశ్వరరావును అర్థించాడు. నామా వెంటనే స్పందించారు. ప్రధానమంత్రి కార్యాలయాన్ని సంప్రదించి, ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి సాయం అందించాలని కోరారు. ధృవాంశ్ వైద్యానికి రూ.3 లక్షలు మంజూరయ్యాయి. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి సదరు ఆస్పత్రికి ఈ మొతం నేరుగా బదిలీ అయింది. ఎంపీ నామాకు ధ్రువాంశ్ కుటుంబం ధన్యవాదాలు తెలిపింది.

ఈజీఎస్ పనుల పరిశీలన

రఘునాథపాలెం, మార్చి 21: రఘునాథపాలెం పంచాయతీలో ఈజీఎస్ నిధులతో చేపట్టిన ఫీడర్ కాలువ పూడికతీత పనులను, మస్టర్‌ను డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ శిరీష గురువారం పరిశీలించారు. ఏపీవో పద్మయ్య నాయుడు, టెక్నికల్ అసిస్టెంట్ మదన్, ఫీల్డ్ అసిస్టెంట్ సూర్యం పాల్గొన్నారు.

జడ్పీటీసీని పరామర్శించిన సండ్ర

జడ్పీటీసీను పరామర్శిస్తున్న మాజీఎమ్మెల్యే సండ్ర

పెనుబల్లి, మార్చి 21: పెనుబల్లి జడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గురువారం ఉప్పలచెలకలోని ఆయన స్వగృహంలో పరామర్శించి త్వరగా కోలుకోవాలన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, కార్యదర్శి భూక్యా ప్రసాద్, ఏఎంసీ మాజీ చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, నాయకులు లక్కినేని వినీల్, తేజావత్ తావు నాయక్, బెల్లంకొండ చలపతిరావు, తిరుమలశెట్టి నాగదాసు తదితరులున్నారు.

సర్టిఫికెట్స్ అందజేత

మధిర, మార్చి 21: మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఈ నెల 1 నుంచి 21 వరకు యాజమాన్యం ఎంఎస్ ఆఫీస్ టూల్స్ ప్రోగ్రాంపై సర్టిఫికెట్ కోర్సు నిర్వహించింది. కోర్సును విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థులకు గురువారం యాజమాన్యం విశ్రాంత ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరరావు చేతుల మీదుగా సర్టిఫికెట్స్‌అంజేసింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎ.ఎల్.ఎన్ శాస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ రవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

మండలంలో జ్వరపీడితుల సర్వే

కొణిజర్ల, మార్చి 21: మండలంలోని గుబ్బగుర్తి గ్రామ పంచాయతీ ఎళ్లన్ననగర్‌లో ఇంటింటికి జ్వర పీడితుల సర్వే, ప్రత్యేక వైద్యశిబిరాన్ని గురువారం వైద్య సిబ్బంది నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కేరాధాకృష్ణ వైద్యపరీక్షలు నిర్వహించారు. 51 మందికి రక్త నమూనాలు సేకరించి 15 మంది జ్వరపీడితులకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రాజేశ్, ఎంఎల్‌హెచ్‌పీ తులసి, బీ దివ్య, ఎల్‌టీ నర్సింహారావు, రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద ముమ్మర తనిఖీలు

కల్లూరు, మార్చి 21: పట్టణంలోని తిరువూరు రోడ్‌లోని కాకతీయ షుగర్ ఫ్యాక్టరీ వద్ద ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద గురువారం తనిఖీలు చేపట్టామని ఎస్సై షాకీర్ తెలిపారు. ద్విచక్ర, మూడు, నాలుగుచక్రాల వాహనాలను తనిఖీలు చేపడుతున్నామన్నారు. ఎన్నికలు పూర్తయ్యేంతవరకు చెక్‌పోస్టు తనిఖీలు ఉంటాయని తెలిపారు.

కేజీబీవీలో ఓటు హక్కుపై అవగాహన

కారేపల్లి, మార్చి 21: కారేపల్లిలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో గురువారం ఓటు హక్కు వినియోగంపై తహసీల్దార్ సంపత్‌కుమార్ గురువారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానంతో ఇంటి నుంచి ఫోన్ యాప్ ద్వారా ఓటు నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. అనంతరం బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్‌ను తహసీల్దార్ సంపత్‌కుమార్, ఎస్సై ఎన్.రాజారాం ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీ ఝాన్సీసౌజన్య, పీడీలు సీత, కల్యాణి, సుల్తాన్, ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షుడు చింతమాల పాపయ్య పాల్గొన్నారు.

మానవజాతి బతకాలంటే మొక్కలను బతికించాలి

ఎఫ్‌డీవో మంజుల

సత్తుపల్లి, మార్చి 21: మానవజాతి బతకాలంటే మొక్కలను బతికించాలని ఎఫ్‌డీవో మంజుల అన్నారు. గురువారం ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫారెస్టు అధికారులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. నీలాద్రి అర్బన్‌పార్కులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మానవ మనుగడకు మొక్కలే జీవనాధారమని, ప్రతిఒక్కరూ మొక్కలను సంరక్షించినప్పుడే రాబోయే తరానికి ఆక్సిజన్ కొరత ఉండదన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్వో స్నేహలత, ఎఫ్ఎస్వో, డీఆర్వోలు, బీట్ ఆఫీసర్లు, ఫారెస్టు సిబ్బంది పాల్గొన్నారు.

పది పరీక్షా కేంద్రాల తనిఖీ

చింతకాని, మార్చి 21: నాగులవంచ, పందిళ్లపల్లితో పాటు పలు గ్రామాల్లోని పదో తరగతి పరీక్షా కేంద్రాలను గురువారం శిక్షణ కలెక్టర్ మయాంక్ సింగ్ తనిఖీ చేశారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కస్టోడియన్ అధికారులు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లను ఆదేశించారు. అనంతరం నాగులవంచ, జగన్నాధపురం, రైల్వేకాలనీ, ప్రొద్దుటూరులోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కేంద్రాల్లో ఓటర్ల కోసం మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పర్యటనలో తహసీల్దార్ ఎన్.రమేష్, పంచాయతీ కార్యదర్శులు కమల ప్రణీత, వినోద్, విజయ్, జయశ్రీ, బీఎల్వోలు ఉన్నారు.

కూసుమంచిలో..

కూసుమంచి, మార్చి 21: కూసుమంచిలోని పదోతరగతి పరీక్షా కేంద్రాన్ని గురువారం పరీక్షల రాష్ట్ర పరిశీలకుడు మదన్‌మోహన్ తనిఖీ చేశారు. విద్యార్థులకు కల్పించిన వసతులపై సిబ్బందిని ఆరా తీశారు. ఎంఈవో రామాచారి ఉన్నారు.

జేవీఆర్ ఓసీ నూతన పీవోకు కిష్టారం వాసుల వినతి

సత్తుపల్లి రూరల్, మార్చి 21: పట్టణంలోని జేవీఆర్ ఓసీ పీవోగా బాధ్యతలు చేపట్టిన ప్రహ్లాదను గురువారం కిష్టారం గ్రామస్తులు కలిసి గ్రామ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. గ్రామాన్ని పొల్యూషన్ కోరల నుంచి కాపాడాలని, అంబేద్కర్‌నగర్‌కు దగ్గరగా ఉన్న బంకర్లను తొలగించాలని, కిష్టారం ఓసీ బ్లాస్టింగ్ వల్ల దెబ్బతిన్న ఎస్సీ, బీసీ కాలనీలను తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామస్తులు గ్రామసర్పంచ్, ఉప సర్పంచ్ చెట్టుమాల రేణుక ఈశ్వర్, కొలపనేని ధనుంజయరావు, ఉడతనేని అప్పారావు, రావి నాగేశ్వరరావు, నరుకుళ్ల శేషగిరిరావు, గుడ్లూరి రమణయ్య, ఉడతనేని భాను ఉన్నారు.

సింగరేణి ఆధ్వర్యంలో వైద్యశిబిరం

సత్తుపల్లి రూరల్, మార్చి 21: మండలంలోని ఓసీ ప్రభావిత ప్రాంతమైన కిష్టారంలోని అంబేద్కర్‌నగర్‌లో గురువారం సింగరేణి జీఎం షాలెంరాజు ఆదేశాల మేరకు సింగరేణి స్పెషలిస్ట్ వైద్యులతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కిష్టారం పీవో నర్సింహారావు ప్రారంభించారు. గ్రామస్తులకు వైద్యులు పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీకాంతరావు, స్రవంతి, పరశురాం, శిరీష, ఎంపీటీసీ సునీత, మాజీ సర్పంచ్ రేణుక, యూనియన్ నాయకులు భరణి, బాలాజీ, సంక్షేమాధికారి విజయసందీప్, గ్రామస్తులు పాల్గొన్నారు.

చంద్రుపట్లలో పోషణ్ పక్వాడ వారోత్సవాలు

కల్లూరు: గర్భిణులకు సీమంతాలు చేస్తున్న ఐసీడీఎస్

కల్లూరు, మార్చి 21: మండలంలోని చంద్రుపట్ల గ్రామంలో పోషణ్ పక్వాడ వారోత్సవాలు గురువారం నిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుజాత గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించి మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషక విలువలతో కూడిన ఆహారం అందుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం చిట్టెమ్మ, కార్యదర్శి ప్రసాద్, ఏఈవో, హెచ్ఎం, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

రామచంద్రరావుబంజరలో..

పెనుబల్లి, మార్చి 21: పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని లంకపల్లి సెక్టార్ పరిధి రామచంద్రరావుబంజరలో ఏసీడీపీవో మెహరున్నిసాబేగం, సూపర్‌వైజర్ హబీబున్నీసా బేగం, గ్రామ కార్యదర్శి నర్సింహారావు ఆహార పద్ధతులు, పోషకాహారంపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు అక్షరభ్యాసం చేశారు. కార్యక్రమంలో శిరోమణి, అంజమ్మ, విజయకుమారి, ఆశ కార్యకర్తలు, గ్రామ దీపికలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

కుంచపర్తిలో..

వేంసూరు, మార్చి 21: మండలంలోని కుంచపర్తి గ్రామంలో పోషణపక్షం కార్యక్రమాన్ని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భవానీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు, తదితర చిరుధాన్యాల ద్వారా ఆహార పదార్థాలు తయారు చేసి తల్లులకు చూపించారు. అనంతరం సామూహిక సీమంతాలు నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌పీ భవానీ, ఏఎన్ఎం అరుణకుమారి, అంగన్‌వాడీ టీచర్లు రత్నకుమారి, రాజ్యలక్ష్మి, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

తనికెళ్లలో..

కొణిజర్ల, మార్చి 21: మండలంలోని తనికెళ్ల రైతు వేదికలో పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా 13 మంది గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసాలు, కిశోర బాలికలకు హెచ్‌బీ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రోజారాణి, సీడీపీవో సీహెచ్ కమల ప్రియ, ఏసీడీపీవోలు బీ శివమ్మ, ఉషారాణి, డాక్టర్ గీత, హెల్త్‌ఆఫీసర్ జాన్సన్ పాల్గొన్నారు.

అట్టహాసంగా 'శ్రీచైతన్య' మహోత్సవం

మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్

ఖమ్మం రూరల్, మార్చి 21: పొన్నెకల్ శ్రీచైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ సంస్థలో గురువారం అట్టహాసంగా 'శ్రీచైతన్య మహోత్సవ్' షురూ అయింది. వేడుకకు ముఖ్య అతిథిగా కలెక్టర్ వీపీ గౌతమ్ విచ్చేశారు. స్టేట్ బోర్డు టెక్నికల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ పుల్లయ్య, సింగరేణి డిప్యూటీ జనరల్ మేనేజర్ ఉజ్వల్‌కుమార్ బెహారా ఉత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. రీసెర్చ్ చదువులో భాగం కావాలని సూచించారు. ఈసీఈ విద్యార్థులు ప్రదర్శనకు ఉంచిన స్మార్ట్ హెల్మెట్ ప్రాజెక్టు తనకు ఎంతో నచ్చిందని కితాబునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయిగీతిక, కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ప్రిన్సిపాల్ పన్నాల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలిస్తున్న కలెక్టర్

బోన్ క్యాన్సర్‌కు చికిత్స ఉంది..!

యశోద హాస్పిటల్ డాక్టర్ హరీష్ కంచెర్ల..

ఖమ్మం సిటీ, మార్చి 21: బోన్ క్యాన్సర్‌కు చికిత్స ఉందని, తొలి దశలోనే చేయిస్తే విజయవంతమయ్యే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయని హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ క్యాన్సర్ స్పెషలిస్ట్ డాక్టర్ హరీష్ కంచెర్ల చెప్పారు. ఆయన గురువారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే, బోన్ క్యాన్సర్‌పై పోరాడి విజయం సాధించిన రోగులతో 'క్యాన్సర్ సర్వైవర్స్ మీట్' నిర్వహిస్తున్నామన్నారు. బోన్ క్యాన్సర్ వ్యాధి టీనేజ్ పిల్లల్లోనే ఎక్కువగా వస్తున్నదని తెలిపారు. ప్రస్తుతం వస్తున్న క్యాన్సర్ వ్యాధులను కీమో థెరపీ, ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ వంటి ఆధునిక చికిత్సా పద్ధతులతో సంపూర్ణంగా తగ్గించ వచ్చని తెలిపారు. ఈ తరహా వైద్య సేవలతో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవన్నారు. 'ఎవింగ్స్ సర్కోమా' అనే క్యాన్సర్ వ్యాధికి రెండేళ్ల క్రితం చికిత్స పొందిన ఖమ్మం నగరానికి చెందిన ఎనిమిదేండ్ల చిన్నారి ప్రస్తుతం సంపూర్ణ ఆరోగ్యంతో ఉందని డాక్టర్ హరీష్ తెలిపారు. సమావేశంలో యశోద ఆసుపత్రి ఖమ్మం మేనేజర్ శ్రీనాథ్ పాల్గొన్నారు.

సత్తుపల్లిలో ప్రపంచ కవితా దినోత్సవం

సత్తుపల్లి టౌన్, మార్చి 21: ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా పట్టణంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో 20 ఏళ్ల ప్రస్థానంలో సృజన ప్రచురించిన కవిత్వాన్ని సమీక్షించారు. సాంప్రదాయ పద్య సాహిత్యం మొదలుకుని కవిత్వ ఆధునిక పోకడలతో హైకూలు వంటి రీతుల్లో కవులు రచించిన సాహిత్యాన్ని ప్రచురించినట్లు పేర్కొన్నారు. ఇకముందు కూడా సృజన సాహితీ సమాఖ్య కవిత్వాన్ని ప్రోత్సహించే కార్యక్రమాలను కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సృజన బాధ్యులు రామకృష్ణ, గట్టె వాసు, మధుసూదనరాజు, నాగేశ్వరరావు, మాదిరాజు మాలతి, అయ్యదేవర శేషగిరిరావు, మల్లికార్జునరావు, రమణమూర్తి, పిచ్చయ్య పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

అక్షరాభ్యాసం చేయిస్తున్న సూపర్‌వైజర్ కృష్ణకుమారి

రఘునాథపాలెం, మార్చి 21: పోషణ పక్షోత్సవాల్లో భాగంగా రఘునాథపాలెం 4వ అంగన్‌వాడీ సెంటర్‌లో చిన్నారులకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కృష్ణకుమారి బుధవారం అక్షరాభ్యాసం చేయించారు. అంగన్‌వాడీ టీచర్ ఉపవాణి తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

వేంసూరు, మార్చి 21: మండలంలోని కందుకూరులోని శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ నెల 26 వరకు వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కార్యనిర్వహణ అధికారి నర్సింహారావు, పాలకమండలి అధ్యక్షుడు చిల్లపల్లి వెంకటేశ్వరరావు ఏర్పాట్లు చేశారు. 21న ధ్వజారోహణం, 22న శ్రీస్వామివారి ఎదుర్కోలు ఉత్సవం, 23న రాత్రి 9.25 గంటలకు స్వామివారి కల్యాణం, 24న ఉదయం స్వామివారి గ్రామసేవ, అనంతరం కందుకూరు భక్తుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. 25వ తేదీ రాత్రి దొంగల దోపోత్సవం, చింతామణి వేందేశాత్మక పద్యనాటకం, 26న స్వామివారి పవళింపు సేవతో పాటు, మ్యూజికల్‌నైట్ కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

మొక్కలు నాటండి.. సంరక్షించండి..

మధిర, మార్చి 21: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మధిర ఫారెస్టు రేంజర్ విజయలక్ష్మి పిలుపునిచ్చారు. ప్రపంచం అటవీ దినోత్సవం సందర్భంగా గురువారం ఆమె ఫారెస్ట్ అధికారులు, సిబ్బందితో కలిసి పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మొక్కల పెంపకాన్ని, అటవీ ప్రాంత సంరక్షణను ప్రతిఒక్కరూ బాధ్యతగా భావించాలన్నారు.

'ప్రియదర్శిని' విద్యార్థినులకు కొలువులు

ఖమ్మం రూరల్, మార్చి 21: హైదరాబాద్‌కు చెందిన స్కిల్ దునియా సంస్థ ఇటీవల నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో మండల పరిధిలోని ప్రియదర్శిని ఇంజినీరింగ్ మహిళా కళాశాలకు చెందిన 74 మంది ఎంపికయ్యారు. గురువారం విద్యార్థినులను కళాశాల చైర్మన్ కాట్రెపల్లి నవీన్ బాబు, ప్రిన్సిపాల్ బి.గోపాల్, వివిధ విభాగాల అధిపతులు అభినందించారు.

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన టీపీసీసీ రాష్ట్ర కన్వీనర్ చెన్నారావు

వైరాటౌన్, మార్చి 21: రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్‌ను గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ రాష్ట్ర కన్వీనర్ దర్జీ చెన్నారావు కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

మలిరెడ్డి కుటుంబానికి సండ్ర పరామర్శ

సత్తుపల్లి, మార్చి 21: పట్టణంలోని మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మురళీరెడ్డి సోదరుల మాతృమూర్తి వీరరాఘవమ్మ ఇటీవల మృతిచెందారు. గురువారం ఆమె సంస్మరణ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరయ్యారు. తొలుత వీరరాఘవమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఆయన వెంట నాయకులు శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, నరుకుళ్ల శ్రీనివాసరావు, కొండపల్లి రమేశ్‌రెడ్డి, కంచర్ల నాగయ్య తదితరులు ఉన్నారు.

మండలంలో పోలీసు కవాతు


పోలీస్ కవాతు నిర్వహిస్తున్న పారా మిలటరీ బలగాలు, పోలీసులు

వైరారూరల్, మార్చి 21: మండలంలోని గొల్లపూడి, అష్టగుర్తి గ్రామాల్లో గురువారం పోలీసులు, పారా మిలటరీ బలగాలు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా ఏసీపీ రహమాన్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు మేమున్నాం అంటూ కవాతు నిర్వహించామన్నారు. ప్రజలు, రాజకీయ పార్టీల నేతలు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సీఐసాగర్, ఎస్సై ఏ వంశీకృష్ణ భాగ్యరాజు, కేంద్ర మిలిటరీ బలగాలు, పోలీసులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

వైరాటౌన్, మార్చి 21: వైరా మున్సిపాలిటీలో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ చిత్తులూరి శ్రీనివాసరావును అసిస్టెంట్ కలెక్టర్ సత్యప్రసాద్ సస్పెండ్ చేశారు. శ్రీనివాసరావుపై విచారణ పూర్తయ్యే వరకు ఎటు వెళ్లొద్దని ఆదేశించారు. శ్రీనివాసరావుపై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సస్పెండ్ చేశారు.

ఎన్టీఆర్‌కు 'భారత రత్న' ఇవ్వండి ప్రధాని మోదీకి ఎంపీ నామా లేఖ

ఖమ్మం, మార్చి 21: విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌ను భారత రత్న అవార్డుతో గౌరవించాలని, ఆయనను భావి తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలపాలని కోరుతూ ప్రధాని నరేంద్ర మోదీకి ఎంపీ, లోక్‌సభలో బీఆర్ఎస్ సభాపక్ష నేత నామా నాగేశ్వరరావు ఇటీవల లేఖ రాశారు. ఈ లేఖను స్వీకరించినట్లుగా ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ఎంపీ నామాకు సమాచారం అందింది.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **దోనెపుడి సునీత, W/o : సురేందర్, వయస్సు** : 22 సం||లు, **నివాసం** : వైరా గ్రామస్తులు, వైరా పోస్టు, వైరా మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు వారి యిలాఖా, వైరా సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం, కొణిజర్ల మండల పరిషత్తు, గుండ్రాతిమడుగు గ్రామ పంచాయితీలో చేరిన గుండ్రాతిమడుగు రెవిన్యూ గ్రామ హద్దులలో, గుండ్రాతిమడుగు రెవిన్యూ సర్వే నెం. 230/అ, య.2.20కు. మింజుమలే 115.55 చ||గ||లు, ఇందుకు చ||మీ|| 96.61, **డాక్యుమెంట్ నెం. 118/2003** గల ఆస్తి హద్దులు : **తూర్పు**: నాకు మిగిలిన స్థలం, **దక్షిణం** : కమర్తపు నాగలక్ష్మి గారి స్థలం మరియు మడకాలక్ష్మి గారి భూమి. **పడమర** : బజారు, **ఉత్తరం** : బజారు.

దండా సుధాకర్ రావు, అడ్వకేట్, ఖమ్మం. **సెల్ : 9399311809**

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **దాసరి శోభారాణి, W/o : శ్రీనివాసరావు, వయస్సు** : 40 సం||లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : మల్లారం గ్రామం, తల్లాడ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు, జిల్లా పరిషత్ ఖమ్మం, కల్లూరు సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసు పరిధిలోని తల్లాడ మండలం, మల్లారం గ్రామ పంచాయితీ, మల్లారం గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా సర్వే నెం. 159/అ/1 దాఖలా య.0.07 1/2 మింజుమలే, విస్తీర్ణం : 242.00 చ||గ||లకు సమానముగు : 203.28 చ||మీ||, **డాక్యుమెంట్ నెం. 82/2018** గల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు**: గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర** : దాసరి శ్రీనివాసరావు గారు ఈరోజున దఖలు పొందిన స్థలము, **ఉత్తరం** : 10 అడుగుల వెడల్పు గల దారి, **దక్షిణం** : దుగ్గిదేవర అప్పారావు గారి స్థలము.

దండా సుధాకర్ రావు, అడ్వకేట్, ఖమ్మం. **సెల్ : 9399311809**

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-1** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని 1). **చెరుకూరి వాసుదేవరావు,** S/o : నరసింహారావు, **వయస్సు** : 43 సం||లు, **వృత్తి** : కాంట్రాక్టర్, **నివాసం** : ఇ.నెం. 11-9-173/1, NST రోడ్డు, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా.
2). **చెరుకూరి జ్యోతి,** W/o : చెరుకూరి వాసుదేవరావు, **వయస్సు** : 25 సం||లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 11-9-173/1, ఎన్.ఎస్.టి. రోడ్, ఖమ్మం పట్టణం, ఖమ్మం జిల్లా
3). **చెరుకూరి జ్యోతి,** W/o : చెరుకూరి వాసుదేవరావు, **వయస్సు** : 25 సం||లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 11-9-173/1, ఎన్.ఎస్.టి. రోడ్, ఖమ్మం పట్టణం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి-1 : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, ఖమ్మం నగర మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, లెనిన్‌నగర్, ఖమ్మం పట్టణం నందు గల ఇ.నెం. 11-9-156/7/2 గల R.C.C. Roof Groundfloor, Firstfloor & Secondfloor House సంబంధిత ఖాళీ స్థలము యుక్తముగా మొత్తం విస్తీర్ణం : 203-31 చ||గ|| = 169-98 చ||మీ|| కలిగి, నిర్మాణ వైశాల్యం : Groundfloor : R.C.C. Roof : 991-61, R.C.C. Roof Toilet : 31-22 చ||అ||, Fristfloor : R.C.C. Roof : 991-61, R.C.C. Roof Toilet : 40-37 చ||అ||, Secondfloor : R.C.C. Roof : 991-61, R.C.C. Roof Toilet : 40-37 చ||అ||లు కలిగి విద్యుత్ ఫిట్టింగ్స్, శానిటరీ ఫిట్టింగులు, సమస్త ఫిక్చర్స్ యుక్తముగా **డాక్యుమెంట్ నెం. 8001/2019** గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు** : నా తాలూకు (Donor) ఇల్లు, **పడమర** : రోడ్డు, **ఉత్తరం** : షేక్ సైదాబీ గారి ఇల్లు (ఇ.నెం. 11-9-156/7/1), **దక్షిణం** : వై.రమేష్ గారి ఇల్లు (ఇ.నెం.11-7-158) & నా తాలూకు (Donor) ఇల్లు (ఇ.నెం. 11-9-173/1).

షెడ్యూలు ఆస్తి-2 : ఖమ్మం జిల్లా అశ్వారావ్పేట రిజిస్ట్రారు మరియు ఖమ్మం జాయింటు సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం రెవిన్యూ జిల్లా, ఖమ్మం అర్బన్ రెవిన్యూ మండల పరిధిలోని, ఖమ్మం పట్టణ మున్సిపల్ పరిధిలోని, నరసింహస్వామి టెంపుల్ రోడ్డు వీధి నందు గల ఇ.నెం. 11-9-173/1Aకి చెందిన, ఖాళీ స్థలము విస్తీర్ణం : 57.63 చ||గ|| లేక తత్సమానం 48.18 చ||మీ||, **డాక్యుమెంట్ నెం. 3292/2006** గల ఈ విక్రయాస్తికి హద్దులు : **తూర్పు** : మున్సిపల్ రోడ్డు, **దక్షిణం** : బండి సరోజిని (W/o. B.Babu Rao) గారి గృహము, **పడమర** : షేక్ చతాజీ (Vender) గృహము. ఇ.నెం. 11-9-173/1A, **ఉత్తరం** : షేక్ మౌలాలీ (S/o. Late. Sk.Janimiya) గారి ప్లాటు.

షెడ్యూలు ఆస్తి-3 : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా, ఖమ్మం జిల్లా పరిషత్, ఖమ్మం అర్బన్ రెవిన్యూ మండలము, ఖమ్మం పట్టణ మునిసిపల్ ఏరియాలోని, స్తంభాద్రి నరసింహస్వామి దేవాలయం వీధి నందు గల మునిసిపల్ ఇ.నెం. 11-9-173/1/A పార్టును చెందిన గృహ కట్టములు పూర్తిగా తొలగించగా తేలబడిన నివేశన ఖాళీ స్థలము విస్తీర్ణం : 61.88 చ||గ|| = 51.73 చ||మీ|| **డాక్యుమెంట్ నెం. 2763/2012** గల ఈ విక్రయాస్తికి హద్దులు : **తూర్పు** : మున్సిపల్ రోడ్డు, షేక్ మౌలాలి (S/o. లేటు షేక్ జానిమియా) Part of H.No. 11-9-173/1/A కి చెందిన ఖాళీ స్థలము మరియు (క్రయంపొందిన (చెరుకూరి జ్యోతి) వారి ఖాళీ స్థలము. **పడమర** : మలీదు నరసయ్య గారి ఖాళీ స్థలము, **ఉత్తరం** : పల్లవి గారి ఇల్లు, **దక్షిణం** : షేక్ మౌలాలి (S/o. లేటు. షేక్ జానిమియా) Part of H.No. 11-9-173/1/A కి చెందిన ఖాళీ స్థలము మరియు బండి బాబూరావు గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బొమ్మగాని రమ్య, W/o : సుధాకర్, వయస్సు** : 34 సం||లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 2-106/బి, అన్నారుగూడెం గ్రామం, తల్లాడ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, కల్లూరు సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, తల్లాడ రెవిన్యూ మండల పరిధిలోని, అన్నారుగూడెం గ్రామ పంచాయితీ ఏరియాలోని, అన్నారుగూడెం రెవిన్యూ రికార్డు దాఖలా 3-73/2 నెంబరు గల ఇల్లు శిధిలమై తొలగించగా ఖాళీగా ఉన్న ఖాళీ నివేశన స్థలము విస్తీర్ణం : 384-00 చ||గ||ల స్థలము లేదా 321.07 చ||మీ||, **డాక్యుమెంట్ నెం.356/2024** గల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు**: షేక్ నాగుల్‌మీరా గారి ఇల్లు, **పడమర** : గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : రోడ్డు, **దక్షిణం** : బొమ్మగాని లక్ష్మయ్య గారి స్థలము,

దండా సుధాకర్ రావు, అడ్వకేట్, ఖమ్మం. **సెల్ : 9399311809**

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **నీలం నాగేశ్వరరావు,** S/o : **హనుమంతరావు, వయస్సు** : 29 సం||లు, **వృత్తి** : బిజినెస్, **నివాసం** : ఇ.నెం. 11-11-200, రమణగుట్ట, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా ఖమ్మం సబ్ జిల్లా ఖమ్మం అర్బన్ మండలం, లోగల ఖమ్మం జిల్లా ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం మున్సిపాలిటీ పరిధిలో గల (ప్రస్తుతం ఖమ్మం నగర మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో కలదు) బుర్హాన్‌పురం నందు గల R.C.C. Roof House ఖాళీ స్థలం యుక్తముగా గల ఇంటికి ఇ.నెం. 11-11-200/5/36 గల మొత్తం విస్తీర్ణం : 94-18 చ||గ|| = 78-73 చ||మీ||, నిర్మాణ వైశాల్యం : R.C.C. Roof House : 457-76Sq.Fts (Including Toilets) అందు గల విద్యుత్ ఫిట్టింగ్స్ మరియు ఫిక్చర్స్ యుక్తముగా **డాక్యుమెంట్ నెం. 314/2024** గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు** : Municipal Corporation Road, **పడమర** : Open place of Others, **ఉత్తరం** : Open place of Neelam Shiva, **దక్షిణం** : House of Pogurthu Venkatamma.

జి.హరేందర్ రెడ్డి అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియ జేయునది ఏమనగా మా క్లయింట్ అయిన Repco Home Finance Limited, Khammam Branch rep by its Branch Manager గారి సూచనల మేరకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ బ్యాంక్ వద్దకు **అక్కినపల్లి రమాదేవి,** W/o. వీరభద్రం, R/o. ఇ.నెం. 11-10-676, బుర్హాన్‌పురం, ఖమ్మం నగరం గారు. Housing Loan ఋణము పొందుటకూ క్రింద సూచించిన షెడ్యూలు స్థిరాస్తిని తనఖా చేయుటకు సంసిద్ధతను వ్యక్తం చేసినారు. సదరు అక్కినపల్లి రమాదేవి గారు క్రింది స్థిరాస్తిని Reg. Sale Deed No: 2489/2020, date: 15-02-2020, ద్వారా బడుగు బుల్లెమ్మ, D/o. అర్జున, W/o. ఉన్నం విల్సన్ రావు, R/o. ఇ.నెం. 11-10-635/బి, బుర్హాన్‌పురం ఖమ్మం గారి వద్ద కొనుగోలు చేసినారని అదే విధంగా బడుగుబుల్లెమ్మ గారు అట్టి స్థిరాస్తిని Reg.Salee Deed No: 511/1994 of date : 04-03-1994 ద్వారా వేమిరెడ్డి నర్సిరెడ్డి గారి వద్ద కొనుగోలు చేసినారని తెలియజేసినారు. కాని సదరు Sale Deed No: 511/1994 ఎక్కడో పోయినదని వెతికనను దొరకలేదని తెలియజేసినారు. ప్రస్తుతం నా క్లయింటు బ్యాంక్ కింది స్థిరాస్తిని తనఖా చేసుకొని ఋణము మంజూరు చేయుటకు సిద్ధముగా ఉన్నారు. కావున కింద సూచించిన స్థిరాస్తిని ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల ఈ దిగువ సూచించిన అడ్రసుకు ఏడు (3) రోజులలో లిఖిత పూర్వకముగా తెలియజేయగలరు. లేని యెడల ఎవరికి ఎట్టి అభ్యంతరములు లేవని తలచి నా క్లైంట్ బ్యాంకు కింది స్థిరాస్తిపై ఋణము మంజూరు చేయగలరు. ఆ తరువాత వచ్చు అభ్యంతరములు చెల్లనేరవు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, ఖమ్మం నగరం, బుర్హాన్‌పురం పరిధిలోని Semi Finished R.C.C. Roofed H.No. 11-10-635/4, విస్తీర్ణం : 100-00 చ||గ|| గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు** : జి.ఉమ గారి గృహము, **పడమర** : 30.Fts వెడల్పు గల కార్పొరేషన్ రోడ్డు, **ఉత్తరం** : మున్సిపల్ గల్లీ మరియు డి.నాగేశ్వరరావు గారి గృహము, **దక్షిణం** : 20Fts. వెడల్పు గల మున్సిపల్ రోడ్డు.

ఇట్లు :**చిన్నాల శ్రీనివాసరావు** అడ్వకేట్ & నోటరీ,ఖమ్మం, Cell : **9652112122, 9440654627**

మన రాష్ట్రం మన పత్రిక **నమస్తే తెలంగాణ**

నమస్తే తెలంగాణ దినపత్రికలో **చందా కొరకై** మరియు **పత్రికా పంపిణీలో** ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల **ప్రకటనలు** (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

మన రాష్ట్రం మన పత్రిక నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★ I, SHAIK NOORJHAN, R/o. 5-2-244/9/1, Mustafa Nagar, Khammam Urban, Khammam, TS-507 001. Changed My Name as SHAIK NOOR JAHAN, W/o. Shaik Jabbar. NT-328434

★ I, CHARISHMA ADAPA, R/o. 8-136/4, Main Road, Bhadrachalam Rd., Aswaraopeta, Bhadradri Kothagudem-507 301, TS. Changed My Name as CHARISHMA KANCHARLA, W/o. Abhinay Kancharla. NT-328434

★ I, JYOTHI KANCHARALA, R/o. 8-136/4, Main Road, Bhadrachalam Rd., Aswaraopeta, Bhadradri Kothagudem-507 301, TS. Changed My Name as JYOTHI KANCHARLA, W/o. Satyanarayana Kancharla. NT-328434

★ I, SATYANARAYANA KANCHARALA, R/o. 8-136/4, Main Road, Bhadrachalam Rd., Aswaraopeta, Bhadradri Kothagudem-507 301. Changed My Name as SATYANARAYANA KANCHARLA, S/o. Pulla Rao Kancharla. NT-328434

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినవి

కడిమి సువర్ణ బేబీ, W/o. **జాకబ్ రమేష్,** నివాసం : ఇ.నెం. 5-5-189/203/1/A & H No 5-5-189/203, ముస్తఫానగర్, పెట్రోల్‌బంక్ దగ్గర, ఖమ్మం జిల్లా అను నేను మామునూరు జిరాక్స్ సెంటర్‌కు వెళ్తుండగా మార్గమధ్యలో ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ (**డాక్యుమెంట్ నెం. 3596/2009**) పోయినది. దొరికినవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు. **Cell: 6300672783**

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.